కథానిక:

రాఘవయ్య రాద్ధాంతం

ఇవిగో, యాభైరూపాయలు; నెల తిరక్కముందే వచ్చేస్తాన్. రోజు రోజంతా యేడుస్తూ కూచోక, కాస్త పిల్లల్ని బాగా చూస్తూండు. అమ్మాయి పెళ్ళి విషయంలో ఆలేదిగులు పెట్టుకోవాక. నే నేదోటి చేస్తాలే. అలా వుండటం నాకు మాత్రం ఆప్రదిష్ట కాదంటావా? నాలుగు సంవత్సరాల్నాడు పెద్ద మనిషై-అదంతా ఎందుకులే, నువ్వు మాత్రం ధైర్యం కలిగివుండు. పిల్లలు నిద్ర పోతున్నట్టున్నారు-నాన్న రెండురోజుల్లో వస్తాడని చెప్పు నిద్రలేచిం తరువాత. అవసరమైన పనిమీద వెళ్లుచున్నాడు - మమ్మల్ని బాగా ఆదుకొని, వేళకి బళ్ళోకి వెళ్లమన్నాడు అనిచెప్పు. పెద్దవాణ్ని కాస్త జాగ్రత్తగా చదవమని చెప్పు. ఎందుకయినా మంచిది. ప్రయివేటుకు రోజూ ఆలీలుగా రెండుపూటలు వెళ్ళమనిచెప్పు;- వెధవ సన్యాసి ఎన్ని ప్రయివేటులు చెప్పించినా, ఏం లాభం లేకపోతూంది. ఒక్కొక్క క్లాసు రెండు సంవత్సరాలు! - అదిగో యేడుస్తున్నావు! దీనికి - పడవటం. నేనే మైపోతానని, నువ్వు అనుకొన్నంత భయపడినంతసేసేం కాను. గృహిణివైనదానివే అలా అధైర్యపడుతూంటే ఇంక పిల్లలేమ్వకేంచేస్తారు? ఏమి తెలియనివాళ్లు. అసలు స్థిరంగా వుండామనేవచ్చాను. కాని ఏంచేసేది. అర్జంటుగా రమ్మని ఉత్తరం వచ్చింది! చావిడి తగిలచెట్లూరుట. దుష్టులు, నేనేం అపకారం చేశానో- రెండు యెడ్లు బండి. బంగారం లాంటి యెడ్లు. పదిహేను వందల రూపాయలకి అడిగారు-అప్పుడిచ్చినా బావుండేది- అదంతా ఎందుకులే; త్వరలోనే వస్తాను. అమ్మాయి పెళ్ళివిషయంలో ఏదోటి చేస్తాగా! మామని కాస్త ధైర్యంగా వుండమనిచెప్పు. కొడుకు ఏదో చెడిపోతున్నట్టు నలుగురితో చెపుతాడు. అది మానుకోమని నేచెప్పినట్టు చెప్పు. ఏం, తెలిసిందా? మీ వాన్నవున్నాడు. దూకాపూ, చేదు బీరకాయ, నాగురించి తెలిసినట్టు ఎవరో చెప్పిన మాటలిన్ని మూటగట్టుకొని ఏవేవో వాగుతూంటాడు. నమ్మవాకు ఏం? వెళ్లుతున్నా. వస్తానే-అరుగో, అబ్బా! ఏడ్పు దీనికంటాను. శుభంగా వెళ్లనీక. మరివస్తాగా-అని జట్కాయెక్కి వెళ్ళిపోయాడు, రాఘవయ్య.

వాకిట్లోవుండి కళ్ళనీళ్ళతో అగపడినంత పర్యంతం చూచింది పూర్ణమ్మ.

అంతకు మించి ఏంచేస్తుంది? ఏంచేయగలుగుతుంది, భారతీయస్త్రీ! భర్తలు తప్పుదోవలు తొక్కుతూ, పరస్త్రీల సాంగత్యం మరిగి పరిగ్గా యిళ్ళకురాక, ఏరెండు నెల్లకో మూడునెల్లకో యింటికి వచ్చి యేడుస్తున్న భార్యల్ని లాలిస్తూ బుజ్జగిస్తూ, ధైర్యాలు చెబుతూ, పిల్లలు లేచి గోలచేస్తారేమో నన్న భయంతో, తాముచేసేపనికి అడ్డు కలిగిస్తారేమోనన్న త్రాసతో రాత్రులు నిద్ర లేదు. తెనాల్లో ఒక స్నేహితుడున్నాడు. పోయింతరువాత వెళుతూవుండే భర్తల్ని-భార్యలు ఏవిధంగా సక్రమమార్గంలోకి తేగలుగుతారు? బుద్ధి, జ్ఞానమనే వివాళ్ళకుండాలి గాని- రెండు సంవత్సరాలు తిరక్కముందే భార్యలచేత కాన్పులు కనిపిస్తూ, పిల్లల్ని పెంపిస్తూ, ఆహారహామూ పొయ్యి పొగల్లో, వంటయిళ్ళలో పనిపిల్లల యేడ్పుల్లో కలిగే విజ్ఞానాన్ని జీర్ణించుకొంటూవుండే భారల్ని మర్చి, ఆమధురానుభూతులకోసం తుదకి సౌఖ్యాలకోసం డబ్బునూ, గౌరవాన్ని మంట కలిపి చరించే భర్తల్ని ఏంచేయగలుగుతారు. పోతుంటే కళ్ళనీళ్ళలో చూడడంతప్ప,విచారించటంతప్ప.

రాఘవయ్య మనిషికాకుండా పోయింది. ఈ మధ్యనుంచే. అంతకు ముందు అతనిలో భార్యంటే ప్రేమ, గౌరవమూ, పిల్లలంటే మమతా మద్దు అన్నీ వుండేవి. ఇప్పుడు వాటి విలువలు తగ్గినయ్! భార్య పిల్లలమీద కృత్రిమపు, తెచ్చిపెట్టుకొన్న ప్రేమ కనబడుతుంది. ఆయన మాట్లాడే మాటల్లో మనసంతా ఎక్కడో నిక్షిప్తమైనట్లు కనబడుతుంది. కారణం తెలుసుకోవందుకు బదులు ఆయన చరిత్రవినటంమంచిది.

మొదట్లో రాఘవయ్య గౌరవం కలవాడనేందుకు సందేహంలేదు. పదహారెకరాల నిక్షేపంలాంటి మాగాణి, హాయిగా పాలికిచ్చుకొని కూచొని తింటే భావుంటుందా? అసలు పాలికివ్వటంలోనే వచ్చింది చిక్కు- పూరకనే ఏమీతోచక వ్యాపారం ఆరంభించాడు. మొదటి పంపత్సరంలో లాభం బాగానే వచ్చింది. వేరుశెనక్కాయ వ్యాపారం రెండుయెకరాలు కొన్నాడు. రెండో సంవత్సరంలో అంత లాభంరాక పోయినప్పటికీ మళ్ళా రెండెకరాలు కొన్నాడు నగలమ్మి. ఇంకేముంది పూళ్ళో దుమారం బయలుదేరింది. ఫలానా రాఘవయ్య సంవత్సరానికి రెండెకరాల కొడికి సంపాదిస్తున్నాడు. అప్పుడే 20 ఎకరాల పొలంచేశాడు అని. ఆ మాటలికి రాఘవయ్య పొంగి పొయ్యాడనే చెప్పాలి. ఒక టనుకొన్నాడు. 'ఇలా మెల్లగా సంపాయించటం ఏమిటి? పసుపు వ్యాపారం చేద్దాం! ఒక్కసారి—' ఆ భావంతోనే వ్యాపారం చేయ నారంభించాడు. రెండు వందల పుట్లు కొన్నాడు.

ఇక్కడ రాఘవయ్య ఒక గొప్ప తప్పుడు త్రోవను పడ్డాడని చెప్పొచ్చు. అతను ఎంత నెపటికీ ఆలోచించింది పసుపు వ్యాపారంలో ఒక్కసారి పైకిపోవచ్చు. అలా పోయినవాళ్లు ఎంతమంది లేరు. అంతకుమించి-ధర తగ్గితే ఒక్కసారి క్రుంగిపోతాను అనే దాన్ని ఆలోచించలేదు. ఆ గర్వంలో అలా అనిపించలేదుమరి.

కేవలం అతనికి అంత ఆశపుట్టటానికి కారణం ఒక గర్వమే అనుకు నేందుకు అవకాశం మరిచి పోయాడు. యజమాని దగ్గరుంటేనే సరిగా పనిచేయని ఈరోజుల్లో, దగ్గర లేకుండా ఎక్కడోవుండి, వారానికోరోజు కారుమీదవచ్చి చూచి అప్పుడే కారుమీద వస్తుంటే వాళ్లు సరిగ్గా పని చేస్తున్నారని నమ్మకమేమిటి? ఇది ఆలోచించ తగ్గదిగా తోనులేదు. రాఘవయ్యకు మన డబ్బుతింటూ మనకే ద్రోహం చేస్తారా ఈ భారత దేశంలోని వ్యక్తులు అని అనుకొన్నాడు. ఫలానా మనుషుల్లో ఫలానా మర్మాలుం టయ్యని తెల్సుకోలేక పోయాడు రాఘవయ్య.

ఇంటిదగ్గర పై ఖర్చులు వాడుకొనేందుకు డబ్బులు కరువై పోయినవి. పెద్దకొడుకు తండ్రి దగ్గరకొచ్చి చెప్పాడు యింటిదగ్గర పరిస్థితులు. పైన వెంటనే యింటికిరమ్మనీ పిల్లలు గోల చేదుతున్నారనీ (ఏదీ ఎట్లున్నా తండ్రంటే పిల్లలకు భలే యిష్టం) చెప్పాడు. యాభై రూపాయలు యిచ్చి రెండురోజుల్లో వస్తున్నానని చెప్పి వళ్ళ గొట్టాడు. మళ్లా డబ్బు లయిపోయినవీ, ఉన్నపాళంగా తీసుకు రమ్మన్నారని రెండునెల్లకి పెద్దకొడుకొస్తే అప్పుడింటికి వెళ్లినాడు.

ఇలాపెద్దకొడుకు వచ్చి డబ్బుతీసుకెళ్ళటంమామూలయింది. మూడునెల్లకో నాలుగునెల్లకో యింటికి రావడం యేడుస్తూన్న భార్యకు ధైర్యాలు కొల్పటం-మళ్లా ఎప్పటికో రావటం! నిన్నటివరకు జరిగినచరిత్రఅది.

ఇవాళ పూర్ణమ్మ ఏడుస్తుందంటే యేడవదూమరి! మూడునెల్ల క్రితం చూచినభర్త నిన్నొచ్చి, ఇవేళ వస్తు తున్నాడంటే, పిల్లలకు ఏడుపురాక ఏమొస్తుంది! పిల్లపెద్దమనిషై నాలుగు సంవత్సరా లయింది. పెళ్ళి చేయవందుకు కారణాలు తలోవిధంగా వూహించుకొని చెప్పుకుంటున్నారు. ఏదన్నా రాక రాక ఓసంబంధంవస్తే, నిర్ణయించటానికి తండ్రికోసం మనిషిని పంపితే అక్కడ కూచొని విలాసాల కైలాసాల్లో కూచొని ఎప్పటికోవచ్చి 'పిల్ల వాడికి చదువు ఆటేలేదు. కనీసం బి. ఎ. చదవంది నాపిల్ల నివ్వను' అని అనేవాడు. అంతటితో వాళ్లు జారుకొనేవాళ్లు, ఇలా జారుకొన్న సంబంధాలు మూడో నాలుగో.

చావిడి తగలబెట్టారు ఎవరో. యెద్దుబండి, తగలబడి పోయినయ్. చావిడి ఎందుకు తగలబెట్టిందీ, అంతఅవసరం ఎందుకు కలిగింది, ఎవరిలోపంవలన కలిగిందంటే, తలోకవిధంగా చెప్పకొంటున్నారు. కొంతమంది అక్కడ దుండగీడులు వున్నారనీ, అనూయతో ఆపనిచేశారనిన్నీ, మరికొంతమంది పుంపుడుకత్తెల తగాదాలవల్ల ఆపని జరిగిందనీ చెప్పుకొంటున్నారు. ఆ చెప్పకోవడంలో రెండోదానికి ఫలంకనబడుతుంది.

ఆవళ్ళటం ఇరవైయోరోజురాత్రి పన్నెండు గంటలకొచ్చాడు. మనిషి మనిషితీరులో లేదు. చిక్కిపోయాడు. అసలేబక్కచిక్కిపోయాడనుకొండీ! కాని ఈ చిక్కిపోటంలో మార్పు కనబడుతుంది. ఏదో ఆస్తంతా అనవసరపు సౌఖ్యాలకోసం అర్పించి, ప్రస్తుతం విస్తృతం నిష్ఠనగా దుఃఖించే వ్యాధిమటుకు కాదు నాల్గుసంవత్సరాల నాయి పెద్దమనిషైన పిల్లను యింట్లో పెట్టుకొని పెళ్ళి చేయలేక పోయాను, కూటికి గుడ్డకు లోటువున్నవాళ్లు పెళ్ళిళ్లు చేస్తున్నారు ఏమిటి వైపరీత్యం - అన్నదిగులు అసలేలేదు. మొత్తానికి ఏవ్యాధితోనో మంచం పట్టాడు. గొప్ప గొప్ప వేరు సంపాదించుకొంటూన్న డాక్టర్లు చెప్పారు 'అది పెద్ద రోగమనీ, (బతకటం ఎంతైనా కష్టమనీ, అది మనిషికి రావాల్సిందని కొదనీ, సుఖవ్యధి సంబంధమనీ- ఓ మాదిరి డాక్టర్లుగూ కాదాన్నే నెలవరించారు.

ఇప్పుడు పూర్ణమ్మకు ప్రపంచం ఏవిధంగ కనపడాలో ఆవిధంగా కనపడింది. తినభర్తను ఈ స్థితికిక్షీణ వ్యక్తుల్ని నిట్టి పోసింది. దగ్గరుంటే, కొట్టి, రక్కి, ఇంకేమైనా చేసేది. అయితేఆమెకోకటిఅర్థంకాకుండాపోయింది. తను భర్తను ఎంతగానో ప్రేమిస్తుంది. ప్రేమించింది. భర్త చేయ మన్న పనల్లా చేసింది. భర్తకు సంబంధించిన ఎన్నో రహస్యాల్ని దాచగలిగింది. ఇన్ని చేసినా తనని భర్త ఎందుకు ప్రేమించటం లేదు? అందంగా లేనా? ఆమాట యెన్నడూ అనలేదే, తనికి మట్టుకు ఏం అందం తెక్కువ? యెంతమంది నీ అంత అందం యెరికుంటుందమ్మా అని అనలేదు. యెందువల్ల తను భర్త ప్రేమకు పాత్రురాలు కాలేక పోయింది. ఇదే అడుగుదామని పిల్లింది భర్తదగ్గరకు ఓ అర్థరాత్రి.

గుడ్డి దీపంలో పెదవులు ఎండిపోయి పాలిపోయిన ముఖంలో శ్వాస ఆడటంలేదు. కెవ్వున కేకవైచింది పూర్ణమ్మ. అందరూ గొల్లుమన్నారు.పిల్లలంతా తెల్లపాలేదాకాఏడ్చారు

పూర్ణమ్మ తెల్లవారగట్ట సుమ పెక్కిన పెలుతురువంక చూచింది. భర్త తలను తన దొడపై వుంచి-ఎర్రగా జీరలు వారిన కళ్లలో కొన్నాళ్ళుగా కూనెలేక చింపిరిగావున్న తలతో వొడుకుతున్న చేతులతో ఇక తన భర్తను గురించి చెప్పకోరు. ఇంకేం చెప్పకొంటారు. చెప్పకోనేదంతా యిదివరకే చెప్పకొన్నారు. ఇకపైన నవ్వుకొంటారు. కొంతమంది హృదయంగల వ్యక్తులు జాలిపడతారు. తనేం పడాలి. ఎంతనీపుపడ్డితే తనబాగా తీరుతుంది? ఎంతకోపం వస్తేమటుకు డబ్బుతిని, ఆస్తి నంతా ధ్వంసంచేసి-కుటుంబాన్ని అప్రతిష్ఠపాలుచేసిన, చివరకు మనిషినీ పొట్టపెట్టుకున్న ఆ నీనులమీదవున్న కసి-ఎరు పెక్కిన కసితీరుతుంది? రేపు అంటారుగామోసు, కొంతమంది ముత్తయిదువులు- 'అమ్మాయి పెళ్ళచేయకండానే చనిపోయాడు. పాపం!' ఇంకా అజాలెంగుకు? వాళ్ళజీవితాల్లో యిటువంటిబాధలు రావుగామోసు! రాకండా వుండటానికి భర్తల్ని అడుగు, అజ్ఞల్లో పెడతారేమో! తినాలా వాళ్ళను గేలి చేసేందుకు తనకి చాతకాకపోయె ఆ అదుపు, అజ్ఞలు!

ఆ సంవత్సరం ఏగ్రహచారమో గాని పసుపు ధర సాంతం క్రిందికి దిగింది. రాఘవయ్య చచ్చి తబ్బిబ్బయ్యాడు. ఆ రెండు వందల పుట్లపసుపు, అలానే వుంచాడు. మళ్లా రెండువందల పుట్లు కొన్నాడు. కలకత్తా ఎసుమతిచేశాడు.

కొన్నాళ్లు గడిచాకకూడ పసుపుధర తగ్గకపోవడం చేత రాఘవయ్యకు ఏమి చేయాలిందీ తోచడంలేదు. ఉన్నపాటిని అమ్మేద్దామంటే నలభై వేల రూపాయలు నష్టమొచ్చేట్టువుంది. ఇంకా అట్టేపెడదామంటే పెరుగుతుందో, ఇంక క్రిందికి పోతుందో- అదిగాక ఊళ్ళో ఒక గుమారం బయలుదేరింది. 'రాఘవయ్య నాంతం దివాలాఎత్తాడనీ, ప్రస్తుతం ఇంటికి రావడం లేదనీ' ఇంటికి రానిమాట నిజమే. ఈ దుమారానికి దడిసి కలకత్తా వెళ్లిపోయాడు.

నాలుగు నెల్లు అక్కడే వున్నాడు. ఇక్కడో సంగతి తెల్సుకోవలసి వుంది. వ్యాపారానికి పెట్టుబడిక్రింద సెంటుపొలం అమ్మలేదు. అంతా.అప్పక్రింద నే తెచ్చాడు. ఈ అప్పులవాళ్లు రాఘవయ్య స్థితి, తెలుసుకొని వారానికొక ఉత్తరం వ్రాయడం ఆరంభించారు. ఇంటి దగ్గర్నుంచి 'ఏమైనాసరి పసుపు అమ్మి రావాల్సింది. యింటిదగ్గర పిల్లలు గోల సెడుతున్నారు. అప్పుల వాళ్ళ గోల ఎక్కువయింది. అని ఉత్తరాలు వారానికొకటి రాసాగినయ్. వీటికి రాఘవయ్య వస్తానే జవాబులు వ్రాస్తూవచ్చాడు. అయిదు వేల రూపాయలు అప్పు యిచ్చిన ఒకతను తెగించి కలకత్తా వెళ్లాడు. అప్పటికి పసుపుధర కాస్త లేచింది. అప్పుడు పసుపు సంతా అమ్మించి రాఘవయ్యను యింటికి తీసుకువచ్చాడు. అప్పులవాళ్లు యిల్లుచుట్టుముట్టవేశారు. ప్రతివాడూ అధికారం చెలాయించడం, యిష్టమొచ్చినట్లు మాట్లాడటం సాగించారు. ఇవన్నీ పడలేక భార్యపేర వున్న రెండెకరాలు మినహాయించి పదెనిమిదెకరాలు ఒక్కపాళంగా అమ్మేశాడు. అప్పులు తీర్చాడు. 'రాఘవయ్య దివాలాతీశాడని ఊళ్ళో కాకి గోల. బయటకిరావటానికి రాఘవయ్యకుతావుతులేకపోయింది.

ఇంతవరకూ రాఘవయ్యలో మానవత్వం చెడకుండానే వచ్చింది. అప్పులకు పోగా మిగిలిన డబ్బుతో యింటి దగ్గర కూచొని వున్నాడు. అప్పటికే పెద్దకూతురు పెద్దదానిమై రెండు సంవత్సరాలయింది. కరువులో అధికమాసం అన్నట్టు ఈ పిల్లగొడవ ఒకటి తెచ్చారు. ఇంకా యింట్లో పెట్టుకూర్చుంటే నలుగురూ నవ్విపోతారన్నారు. వీలుగాదు. ఖచ్చితంగా ఏమైనా పెళ్లి చేయాలన్నారు. అప్పుడు రాఘవయ్య ఒకటి చెప్పాడు' ఇప్పుడు పెళ్ళిచేయడం నాతరంకాదు. అంగులో పెంటుపొలం లేదని ఎవ్వడూ పెద్దవాడురాడు. తగినవాడు వస్తానుకుంటే ఏమీలేనివాడు వస్తాడు. అటువంటి లేనివాడికి నాపిల్లనిచ్చి కష్టపెట్టను. న్యూలు ఫైనలువరకు చదువుకొంది. నాపిల్లకు ఏం తక్కువ? అన్నమీదట మళ్ళా ఎవ్వరూ తల ఎత్తలేదు.

కొన్నాళ్లు కూచొని ఆలోచించాడు రాఘవయ్య. ఇలా పొలంలేకుండా, డబ్బు చేతిపట్టుకొని కూచుంటే కుదరదు. బెజవాడ అనాతల తక్కువ డబ్బుతో ఇదివరకంతిపొలం వస్తుందని, తెనాలి స్నేహితునితో ఆలోచించి కొన్నాడు. ఒకటేచేవ. ఇరవై ఎకరాలు, అది స్వంతంగా వ్యవసాయం చేస్తే గాని బాగుపడదు. పన్నెండువేలు రూపాయలు పెట్టి రెండు ఎడ్లను, అయిదువందల రూపాయలు పెట్టి బండినికొని, ఒక మధ్యవర్తిని పెట్టి వాడికిజీతంయిచ్చి, పనంతావాడి అధీనాన్నే యిట్టేదూశాడు.

ఇక్కడ రాఘవయ్య గొప్ప పొరపాటు పడ్డాడు. పనంతావాళ్ళకు వప్పజెప్పి తాను బెజవాడలో విలాసాల్లోపడి, యింటి ముఖం మరిచి పోయాడు. యజమాని దగ్గరుంటేనే సరిగా పనిచేయని ఈరోజుల్లో, దగ్గర లేకుండా ఎక్కడోవుండి, వారానికోరోజు కారుమీదవచ్చి చూచి అప్పుడే కారుమీద వస్తుంటే వాళ్లు సరిగ్గా పని చేస్తున్నారని నమ్మకమేమిటి? ఇది ఆలోచించ తగ్గదిగా తోనులేదు. రాఘవయ్యకు మన డబ్బుతింటూ మనకే ద్రోహం చేస్తారా ఈ భారత దేశంలోని వ్యక్తులు అని అనుకొన్నాడు. ఫలానా మనుషుల్లో ఫలానా మర్మాలుం టయ్యని తెల్సుకోలేక పోయాడు రాఘవయ్య.

ఇంటిదగ్గర పై ఖర్చులు వాడుకొనేందుకు డబ్బులు కరువై పోయినవి. పెద్దకొడుకు తండ్రి దగ్గరకొచ్చి చెప్పాడు యింటిదగ్గర పరిస్థితులు. పైన వెంటనే యింటికిరమ్మనీ పిల్లలు గోల చేదుతున్నారనీ (ఏదీ ఎట్లున్నా తండ్రంటే పిల్లలకు భలే యిష్టం) చెప్పాడు. యాభై రూపాయలు యిచ్చి రెండురోజుల్లో వస్తున్నానని చెప్పి వళ్ళ గొట్టాడు. మళ్లా డబ్బు లయిపోయినవీ, ఉన్నపాళంగా తీసుకు రమ్మన్నారని రెండునెల్లకి పెద్దకొడుకొస్తే అప్పుడింటికి వెళ్లినాడు.

ఇలాపెద్దకొడుకు వచ్చి డబ్బుతీసుకెళ్ళటంమామూలయింది. మూడునెల్లకో నాలుగునెల్లకో యింటికి రావడం యేడుస్తూన్న భార్యకు ధైర్యాలు కొల్పటం-మళ్లా ఎప్పటికో రావటం! నిన్నటివరకు జరిగినచరిత్రఅది.

ఇవాళ పూర్ణమ్మ ఏడుస్తుందంటే యేడవదూమరి! మూడునెల్ల క్రితం చూచినభర్త నిన్నొచ్చి, ఇవేళ వస్తు తున్నాడంటే, పిల్లలకు ఏడుపురాక ఏమొస్తుంది! పిల్లపెద్దమనిషై నాలుగు సంవత్సరా లయింది. పెళ్ళి చేయవందుకు కారణాలు తలోవిధంగా వూహించుకొని చెప్పుకుంటున్నారు. ఏదన్నా రాక రాక ఓసంబంధంవస్తే, నిర్ణయించటానికి తండ్రికోసం మనిషిని పంపితే అక్కడ కూచొని విలాసాల కైలాసాల్లో కూచొని ఎప్పటికోవచ్చి 'పిల్ల వాడికి చదువు ఆటేలేదు. కనీసం బి. ఎ. చదవంది నాపిల్ల నివ్వను' అని అనేవాడు. అంతటితో వాళ్లు జారుకొనేవాళ్లు, ఇలా జారుకొన్న సంబంధాలు మూడో నాలుగో.

చావిడి తగలబెట్టారు ఎవరో. యెద్దుబండి, తగలబడి పోయినయ్. చావిడి ఎందుకు తగలబెట్టిందీ, అంతఅవసరం ఎందుకు కలిగింది, ఎవరిలోపంవలన కలిగిందంటే, తలోకవిధంగా చెప్పకొంటున్నారు. కొంతమంది అక్కడ దుండగీడులు వున్నారనీ, అనూయతో ఆపనిచేశారనిన్నీ, మరికొంతమంది పుంపుడుకత్తెల తగాదాలవల్ల ఆపని జరిగిందనీ చెప్పుకొంటున్నారు. ఆ చెప్పకోవడంలో రెండోదానికి ఫలంకనబడుతుంది.

ఆవళ్ళటం ఇరవైయోరోజురాత్రి పన్నెండు గంటలకొచ్చాడు. మనిషి మనిషితీరులో లేదు. చిక్కిపోయాడు. అసలేబక్కచిక్కిపోయాడనుకొండీ! కాని ఈ చిక్కిపోటంలో మార్పు కనబడుతుంది. ఏదో ఆస్తంతా అనవసరపు సౌఖ్యాలకోసం అర్పించి, ప్రస్తుతం విస్తృతం నిష్ఠనగా దుఃఖించే వ్యాధిమటుకు కాదు నాల్గుసంవత్సరాల నాయి పెద్దమనిషైన పిల్లను యింట్లో పెట్టుకొని పెళ్ళి చేయలేక పోయాను, కూటికి గుడ్డకు లోటువున్నవాళ్లు పెళ్ళిళ్లు చేస్తున్నారు ఏమిటి వైపరీత్యం - అన్నదిగులు అసలేలేదు. మొత్తానికి ఏవ్యాధితోనో మంచం పట్టాడు. గొప్ప గొప్ప వేరు సంపాదించుకొంటూన్న డాక్టర్లు చెప్పారు 'అది పెద్ద రోగమనీ, (బతకటం ఎంతైనా కష్టమనీ, అది మనిషికి రావాల్సిందని కొదనీ, సుఖవ్యధి సంబంధమనీ- ఓ మాదిరి డాక్టర్లుగూ కాదాన్నే నెలవరించారు.

ఇప్పుడు పూర్ణమ్మకు ప్రపంచం ఏవిధంగ కనపడాలో ఆవిధంగా కనపడింది. తినభర్తను ఈ స్థితికిక్షీణ వ్యక్తుల్ని నిట్టి పోసింది. దగ్గరుంటే, కొట్టి, రక్కి, ఇంకేమైనా చేసేది. అయితేఆమెకోకటిఅర్థంకాకుండాపోయింది. తను భర్తను ఎంతగానో ప్రేమిస్తుంది. ప్రేమించింది. భర్త చేయ మన్న పనల్లా చేసింది. భర్తకు సంబంధించిన ఎన్నో రహస్యాల్ని దాచగలిగింది. ఇన్ని చేసినా తనని భర్త ఎందుకు ప్రేమించటం లేదు? అందంగా లేనా? ఆమాట యెన్నడూ అనలేదే, తనికి మట్టుకు ఏం అందం తెక్కువ? యెంతమంది నీ అంత అందం యెరికుంటుందమ్మా అని అనలేదు. యెందువల్ల తను భర్త ప్రేమకు పాత్రురాలు కాలేక పోయింది. ఇదే అడుగుదామని పిల్లింది భర్తదగ్గరకు ఓ అర్థరాత్రి.

గుడ్డి దీపంలో పెదవులు ఎండిపోయి పాలిపోయిన ముఖంలో శ్వాస ఆడటంలేదు. కెవ్వున కేకవైచింది పూర్ణమ్మ. అందరూ గొల్లుమన్నారు.పిల్లలంతా తెల్లపాలేదాకాఏడ్చారు

పూర్ణమ్మ తెల్లవారగట్ట సుమ పెక్కిన పెలుతురువంక చూచింది. భర్త తలను తన దొడపై వుంచి-ఎర్రగా జీరలు వారిన కళ్లలో కొన్నాళ్ళుగా కూనెలేక చింపిరిగావున్న తలతో వొడుకుతున్న చేతులతో ఇక తన భర్తను గురించి చెప్పకోరు. ఇంకేం చెప్పకొంటారు. చెప్పకోనేదంతా యిదివరకే చెప్పకొన్నారు. ఇకపైన నవ్వుకొంటారు. కొంతమంది హృదయంగల వ్యక్తులు జాలిపడతారు. తనేం పడాలి. ఎంతనీపుపడ్డితే తనబాగా తీరుతుంది? ఎంతకోపం వస్తేమటుకు డబ్బుతిని, ఆస్తి నంతా ధ్వంసంచేసి-కుటుంబాన్ని అప్రతిష్ఠపాలుచేసిన, చివరకు మనిషినీ పొట్టపెట్టుకున్న ఆ నీనులమీదవున్న కసి-ఎరు పెక్కిన కసితీరుతుంది? రేపు అంటారుగామోసు, కొంతమంది ముత్తయిదువులు- 'అమ్మాయి పెళ్ళచేయకండానే చనిపోయాడు. పాపం!' ఇంకా అజాలెంగుకు? వాళ్ళజీవితాల్లో యిటువంటిబాధలు రావుగామోసు! రాకండా వుండటానికి భర్తల్ని అడుగు, అజ్ఞల్లో పెడతారేమో! తినాలా వాళ్ళను గేలి చేసేందుకు తనకి చాతకాకపోయె ఆ అదుపు, అజ్ఞలు!

గోల్డెన్
శాండల్ పుడ్
గొప్పవారు ఉపయోగించే
సబ్బు

పరిశుద్ధమైన చందనతైలముతో శాస్త్రీయముగా తయారు చేయబడిన సబ్బు

బెంగాల్ కెమికల్ ప్రొడక్టు

ఏజంట్లు: ఎస్. దేశాయ్ గాండర్ అండ్ కంపెనీ,
41, బందరు వీధి, మదరాసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపితము : 1908)

అనుమతిపొందిన మూలధనం	రు. 2,40,00,000	చెల్లింపబడిన మూలధనం	రు. 1,00,00,000
జారీచేసి, దండాచేసిన మూలధనం	రు. 2,00,00,000	నిలవున్న నిధులు	రు. 1,14,25,000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు బ్రాంచి: 3, ఎస్లబాలుచెట్టివీధి, టి.టి. ఫోన్:2675.
కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్ద బజారు వీధి, ఫోన్ : 280.

భారతదేశమున అన్ని ముఖ్యమైనచోట్ల బ్రాంచీలు, ఏజన్సీలు ఉన్నవి.
అన్నిరకముల దేశీయ-విదేశీయ బ్యాంకింగువ్యాపారంచేయబడును. అంగీకరింపబడిన కాతాదార్లకు ఫ్లోటింగ్, డాలర్ క్రెడిట్లు యేర్పాటుచేయబడును. విదేశ బిల్లుల వ్యాపారము చేయబడును. ఇండోర్, మో. ప్రదేశాలమీద డ్రాఫ్టులకు ఇతర వ్యాపారములకు సౌకర్యములు ఈ బ్యాంకువారు ఏర్పాటు చేసియున్నారు.

కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు.
డబ్ల్యు. టి. గ్రౌండ్ వాటర్, మేనేజరు.



అమెరికాలోని ప్రాథమిక పాఠశాలల నమూనా

నేటి పాఠ్యగ్రంథాలు

పాఠ్యగ్రంథాలు లేక వాచకాలు మున్నగునవి మదరాసు ప్రభుత్వమువారి నూతన ప్రణాళికలనుబట్టి తయారవుతూ వుంటాయని వాదకాల పీఠికలద్వారా తెలుస్తూవుంది.

అయితే- ఈ ప్రణాళికలు ఎన్నేళ్ళ కొక పర్యాయం మారుతూవుంటాయో మనకు తెలియదు కాని - ఉపాధ్యాయవర్గానికి తెలియకపోదు. కాగా-ప్రతి సంవత్సరం మారుతూనే వుంటాయని మాత్రం వినికిడి.

వాచకాది రచయితలు బి. ఏ, బి. ఇ. డి. విద్వాన్, శిరోమణి, ఇత్యాది డిగ్రీలుకల ఉపాధ్యాయులే కాకుండా డి.ఇ. ఒలు (డిప్టీ స్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు) కావడంకూడా వుంది. క్లాసువారీ విద్యార్థులకు సరిపడుపాఠముల రచనా సామర్థ్యం తెదితలులకుండనే ఆ వాచకాది రచనలకు ప్రభుత్వం వారిని పురమాయించి వుండవచ్చు.

ప్రభుత్వం ఇంతటి దృఢసంకల్పం కలదికనుక నే పాఠ్య గ్రంథ భాగాలలోని దోషాదోష నిరూపణలు ఇతిరులు ప్రతికొముఖమున వల్లడిచేస్తూవున్న సంగతిని కాకిగోలగా చూస్తూ ఊగుకుంటూవుంది.

అయినప్పటికీ అభ్యుదయగాములూ, నిష్పాక్షికులూ, దయామయులూ అయినప్రతికలవారి సాయాన్ని మనం మన అభిప్రాయాలను వెల్లడింపక తప్పగు.

వకమాట- నేటి విద్యావిధానం నాటి విద్యావిధానంకంటే సర్వవిధాలా పరిపూర్ణ పరిపుష్టి కలదనే అభిప్రాయం లోకంలో స్థిరపైపోయింది. ఈ అభిప్రాయ మందతి యథార్థక ధనం ఎంతవరకు యథార్థమో పరిశీలించడానికి ఇది అదనుకాదు. కాని- నేటి విద్యావిధానంకూడా ఇహపర సాధకంగా ఎంతవరకూవుందో ఊహించడం బహుకష్టమే. చూడండి.-

నేడు ఒక ఫస్టుఫారం విద్యార్థికి— 1 తెలుగు, 2 ఇంగ్లీషు, 3 సాంఘిక విజ్ఞాన శాస్త్రం, 4 సామాన్యశాస్త్రం, 5 సైన్సు, 6 లెక్కలు, 7 హిందీ, 8 వ్యాకరణం, 9 సంగీతం.

ఇంకా- నాండిటేల్సు కనీసం రెండు మూడు. వీటన్నిటికీ నోట్సు వ్రాయడానికి ఒక్కొక్క సబ్జక్టుకు నాలుగైదు ఎక్సర్‌సైజు పుస్తకాలు. ఇవి-నలభై, ఏభై, అరవై, ఎనభై పేజీలు కలవిగా వుండాలి. అంతేకాని-సరిసమాన పేజీలూ-రూళ్లువున్నవి పనికిరావు. వ్రాత యావత్తూ పెన్ టెన్ పెన్తో సాగాలి.

ఈ ఆరవ తరగతి విద్యార్థి చదవడానికి పెట్టిన పది, పన్నెండు పుస్తకాలలోనూ, ఒక తెలుగు వాచకపుస్తక పాఠాలు చిత్తిగిస్తే మిగతా పుస్తకాలు ఎంత తేలికగా వానికి బోధపడతాయో మనం ఊహించుకోగలుగుతాం. ఇలాగే-ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల వారికి కూడా తెలుగు పాఠ్య గ్రంథాలు అబోధక మార్గంలోనే వున్నాయి.

1946-47 సంవత్సరంలో మొదటిఫారం (6వ తరగతి) విద్యార్థికి- 'నవ్యాంధ్రవాచకము' పాఠ్య గ్రంథం. అందులో— పాఠం-20- 'చిత్రాంగుని జన్మ వృత్తాంతము'

.....లేచి బచ్చికమేసి కొలకు నీరు త్రాగి..... నేను జెదరి చవుకలించిదాటుచు బాటి ..... శ్రేణకుహరములు ..... మెల్లని చల్లగాలి పొలయగా ..... మూపురుపుతో..... దువాళించుచు ..... సద్యోజాతమైన కదంబసుకుళ జాతము మేయుచు..... రానకొమరు డాచమనము చేయరస